నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

# రాజ్యం ఆహారాలుగా...వృత్తులు శ్రేణులుగా

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర



### శాతవాహనుల పరిపాలనా విధానం

- శాతవాహనులు మౌర్యులకు సామంతులుగా అధికారంలోకి వచ్చారు. కాబట్టి మౌర్యుల పరిపాలనలో కూడా మౌర్యుల పాలన విధానాన్ని అనుసరించారు.
- శాతవాహనుల పాలనా వ్యవస్థకు ఆదర్శం – మౌర్యులు
- శాతవాహనులు తమ పాలనలో మార్గదర్శకాలుగా తీసుకున్న రెండు గ్రంథాలు కౌటిల్యుడి అర్థ శాస్త్రం, మనువు మనుధర్మ శాస్త్రం.
- కౌటిల్యుడి అర్థశాస్త్రంలో పేర్కొన్న సప్తాంగాల ప్రకారం శాతవాహనులు పరిపాలించారు.
- శాతవాహనుల పరిపాలనా వ్యవస్థ గురించి తెలియజేసే శాసనం ఉన్నావ్ ఘర్ శాసనం.
- శాతవాహన రాజ్యం బలమైన కేంద్రీకృత రాచరికం కాదు.
- శాతవాహనులు వికేంద్రీకృత విధానం, పరిమిత యంత్రాంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు.
- శాతవాహనులు పాలనలో పురుషార్థాలకు ప్రాధాన్యమిచ్చారు.

### రాజు–రాజ్యం

- శాతవాహన రాజులు మహాపథ నిర్మాతలుగా ప్రసిద్ధి
- శాతవాహనుల కాలంలో రాజు రాజ్యాధినేత.
- రాజుకు రాజ్యం/ అధికారం వారసత్వంగా లభించేది.
- రాజు దైవాంశ సంభూతుడు. రాజ్యాధికారం దైవదత్తం అనే భావన ఉండేది.
- రాజు ప్రాజ్ఞ నిరంకుశుడు అయినప్పటికీ, శ్రేయోరాజ్య భావనతో పాలించారు.
- సప్తాంగాల్లో రాజు ప్రధానుడు.
- రాజు వైదిక, వర్ణాశ్రమ ధర్మాలను పరిరక్షించాలి.
- రాజుకు ఉన్న విద్యుక్త ధర్మాలన్నీ పూర్తిగా సమర్థవంతంగా నిర్వహించిన శాతవాహన రాజుల్లో గౌతమీపుత్ర శాతకర్ణి గొప్పవాడు.
- శాతవాహనులు తమ రాజ్యాన్ని కింది విధంగా విభజించి పాలించారు.

  రాజ్యం– రాజు
  ఆహారాలు – అమాత్యులు
  విషయాలు – విషయపతులు
  గ్రామాలు – గ్రామిణి/ గ్రామిక
- రాజు రాజ్యానికి అధిపతి
- పాలనా సౌలభ్యం కోసం, రాజ్యాన్ని ఆహారాలుగా విభజించారు.
- శాతవాహనుల అత్యున్నత పాలనా విభాగం– ఆహారం

**శాతవాహనుల కాలంనాటి ముఖ్య ఆహారాలు**

గోవర్ధన హార
కోడూరు హార
సోపార హార
మైసోలియా హార
శాతవాహన హార

- ఆహారాల్లో ప్రసిద్ధి చెందినది – గోవర్ధన హార
- ఆహారాలపై అధికారిని అమాత్యుడు అని పిలిచేవారు.
- అమాత్యులకు వంశపారంపర్య హక్కులు లేవు
- ఆహారాలను మళ్లీ విషయాలుగా విభజించారు.
- విషయాలపై అధికారిని విషయపతి అని పిలిచేవారు.
- పాలనా విభాగాల్లో చివరిది, ముఖ్యమైనది గ్రామం
- గ్రామంపై అధికారిని గ్రామిక/ గ్రామిణి అని పిలిచేవారు.

### పట్టణ పాలన

- శాతవాహనుల కాలంనాటి పట్టణ ప్రాంతాలను గురించి తెలియజేసే శాసనం భట్టిప్రోలు నిగమ సభ శాసనం
- ఈ శాసనాన్ని జారీ చేసినది కుబేరుడు
- పట్టణ పాలనను నిర్వహించేది నిగమసభలు
- నిగమసభలనేవి పౌరసభలు. నిగమసభలోని సభ్యులు గహపతులు
- గహపతులు సమాజంలో కులపెద్దలుగా కూడా చెలమణి అయ్యేవారు
- నిగమసభలు స్వతంత్ర పాలనాధికారాలు కలిగి ఉండేవి.
- ఆంధ్రులు పట్టణాల్లో నివసించేవారని వారికి 30 కోటలు ఉన్నాయని మెగస్తనీస్ తన ఇండికా గ్రంథంలో పేర్కొన్నాడు.

### స్థానిక పరిపాలన

- పాలనా వ్యవస్థలో చివరి విభాగం గ్రామం.
- శాతవాహనుల కాలంలో పరిపాలనకు ప్రాతిపదిక గ్రామం.
- గ్రామ పరిపాలనకు గ్రామసభలు ఉండేవి.
- గ్రామంపై అధికారిని గ్రామిక/ గుల్మిక/ గ్రామిణి అని పిలిచేవారు.
- గ్రామాధికారి ఆధీనంలో 5 నుంచి 10 గ్రామాలుండేవి. ఈ ప్రాదేశిక విభాగాన్ని గుల్మి అని, దీని అధిపతిని గుల్మికుడు అనేవారు.
- మూడో పులోమావి జారీ చేసిన మ్యాకధోని శాసనం శాతవాహనుల కాలం నాటి గ్రామపాలన గురించి, గ్రామంలో ముఖ్య శాంతిభద్రతల అధికారి అయిన గుల్మిక వివరాలను అందించింది.
- గ్రామస్థాయిలో ఉండే అధికారులు
- లేఖకుడు –గ్రామస్థాయిలో ఉత్తర ప్రత్యుత్తరాలు
- మహాతరహా –గ్రామాధ్యక్షుడు
- మహాఆర్యక – గ్రామస్థాయిలో మతధార్మిక వ్యవహారాలు
- ప్రతిహారి – రాజు ఆదేశాలను గ్రామస్థాయికి తీసుకుపోయే అధికారి
- గ్రామసభలకు స్వయం పాలనాధికారాలు ఉండేవి.

### మంత్రిమండలి

- రాజుకు పరిపాలనలో సహకారం అందించడానికి మంత్రి పరిషత్/ మంత్రి మండలి ఉండేది.
- రాజు సలహాలను అమలు చేయడానికి అక్షపటం అనే సచివాలయం ఉండేది.
- రాజుకు పాలనలో సలహాలు ఇవ్వడానికి ప్రధానంగా నలుగురు మంత్రులుండేవారు. వారు
- రాజ అమాత్యులు – రాజుకు సలహాలు ఇచ్చే మంత్రులు
- మహా అమాత్యులు – ప్రత్యేక కార్యనిర్వహణ కోసం నియమితులైన మంత్రులు
- విశ్వఅమాత్యులు – రాజు ఆంతరంగిక సలహాదారులు
- అమాత్యులు – ఆహారములకు అధిపతులు

### శాతవాహనులు– సైనిక వ్యవస్థ

- శాతవాహన రాజులు తరచుగా చేసిన దండయాత్రల వల్ల వారికి పెద్ద సైనిక బలం ఉన్నట్లు తెలుస్తుంది.
- హాతిగుంఫా శాసనం శాతవాహనుల కాలం నాటి చతురంగ బలాలను గురించి పేర్కొన్నది.
- శాతవాహనుల కాలంనాటి సైనిక విన్యాసాలు, వ్యూహరచన అమరావతి శిల్పాల ద్వారా తెలుస్తున్నది.
- స్కందవారం అంటే తాత్కాలిక సైనిక శిబిరం
- కటకం అంటే సైన్యాగారం
- ప్రతి రాష్ట్రంలోనూ సైన్యాగారం ఉండేది.
- ప్రతి నగరానికి రక్షణ మార్గాలు ఉండేవి.

### ముఖ్య అధికారులు

- రాజుకు పాలనలో సలహాలివ్వడానికి మంత్రి మండలితోపాటు ముఖ్యమైన అధికారులు కూడా ఉండేవారు.
- మహాసేనాధిపతి – సైన్యానికి అధిపతి
- హిరణికుడు – కోశాధికారి
- భాండారికుడు – వస్తు సంచయిక అధికారి
- నిబంధకారుడు – రికార్డులను భద్రపరిచే అధికారి
- మహామాత్ర – మత ధార్మిక విషయాలపై అధికారి
- ప్రతిహారుడు – కోట రక్షకుడు ప్రజలకు రాజ దర్శనం కల్పించే అధికారి
- లేఖకుడు – రాజాజ్ఞలను రచించి, భద్రపరిచే అధికారి
- దూత – రాయబారి
- అక్షపటల – రాజాజ్ఞలను అమలు పరిచే అధికారి
- రజ్జిగాహకుడు – భూమిని సర్వే చేసి, శిస్తు నిర్ణయించి వసూలు చేసే అధికారి
- పరిందవారాలు – సైనిక దళంలో గూఢచారులు
- ఉద్యోగులకు / అధికారులకు జీతాలు ధన రూపంలో చెల్లించేవారు

### శాతవాహనులు–ఆర్థిక పరిస్థితులు

**వ్యవసాయం– పంటలు**

- శాతవాహనుల కాలంలో ప్రధాన వృత్తి వ్యవసాయం.
- వ్యవసాయానికి బావులే ప్రధాన ఆధారం.
- నీళ్లు తోడటానికి ఉదక యంత్రాలను వాడేవారు. దీన్నే పర్షియా చక్రం అని కూడా అంటారు.

**పండించిన పంటలు**

| | |
|---|---|
| సజ్జలు | నువ్వులు |
| చెరకు | అల్లం |
| ఉల్లి | రాగులు |
| పత్తి | కంది |
| ఆముదాలు | వరి |
| పెసర | కొబ్బరి |

- బెల్లం బట్టీలు, కొబ్బరి తోటలు, ఆకుతోటలు ఎక్కువగా ఉండేవి.
- శాతవాహనుల కాలంలో ప్రధాన వాణిజ్య పంట – కొబ్బరి
- ప్రధాన ప్రయాణ సాధనం – ఎండ్లబండి
- పంటలు పండే క్షేత్రాలు – సీత క్షేత్రాలు
- వ్యవసాయ పర్యవేక్షణ అధికారి –సీతాధ్యక్ష
- వ్యవసాయ పొలాల్లో స్త్రీ పురుషులు కలిసి పని చేసేవారని గాథాసప్తశతి పేర్కొన్నది.
- ఆధునిక వ్యవసాయ పనిముట్లను తయారు చేయడానికి ఏర్పాటు చేసిన నిపుణుల సంఘం ఓదయంత్రిక
- ఉదగయంత్రం – బావుల నుంచి నీటిని పైకి లాగే యంత్రం
- ఘటి యంత్రం – భూమిని దున్నే యంత్రం
- గరిక యంత్రం – ముడి పత్తి నుంచి విత్తనాలు వేరు చేసే యంత్రం
- వ్యవసాయంతో పాటు పశుపోషణ కూడా చేసేవారు.

### భూస్వామ్యం– భూమిశిస్తు

- శాతవాహనులు భూస్వామ్య వ్యవస్థను మొదటిసారిగా ప్రారంభించారు.
- భూమిని దానం చేసే పద్ధతిని ప్రారంభించారు.
- బ్రాహ్మణ, శ్రవణుకులకు భూ పరిహారాలిచ్చే సంప్రదాయాన్ని ప్రారంభించారు.
- మొదటిసారిగా దానం చేసిన భూములపై పరిపాలనాధిక్యతను, నియంత్రణను వదులుకున్న శాతవాహన రాజు గౌతమీపుత్ర శాతకర్ణి.
- భూమిపై రైతుల హక్కులు గుర్తించబడ్డాయి.
- రాజ్యంలోని వ్యవసాయ భూమి అంతా రాజు సొంతం కాదు. కేవలం రాజు క్షేత్రం మాత్రమే రాజుకు సొంతం.
- రాజు సొంత భూములు– రాజుక్షేత్రం, రాజకంబేట
- రాజ్యానికి ప్రధాన ఆదాయ మార్గం భూమిశిస్తు
- భూమి శిస్తు – 1/6 వంతు లేదా 18 శాతం
- భూమి శిస్తును ధేయమేయ/ రాజభాగం/ భాగ అని పిలిచేవారు.
- భూమి పన్ను గాక రహదారుల సుంకాలు, కరుకర అనే వృత్తిపన్నులు వసూలు చేసేవారు.
- పన్నులను ధన, ధాన్య రూపంలోను వసూలు చేసేవారు
- క్షేత్రస్థాయిలో భూమిని సర్వే చేసి, శిస్తు నిర్ణయించి వసూలు చేసేది రజ్జగాహకుడు.

### ముఖ్య పన్నులు

- భాగ – పండిన పంటలో 1/6 వంతు
- కరుకర – వృత్తి సంఘాలు చెల్లించే పన్ను
- కర– కూరగాయలు తోటలపై విధించే పన్ను
- శుల్క – నీటి తీరువా పన్ను
- యజ్ఞ యాగాదుల సమయంలో రాజు ప్రజలపై విధించే పన్ను బలి
- ప్రధాన ఆదాయ వనరులు భూమిశిస్తు, రేవు సుంకాలు, వృత్తి సంఘాలు

### శ్రేణులు –వృత్తి సంఘాలు

- శాతవాహనుల కాలంలో ఒక్కొక్క వృత్తిని అనుసరించే వారు ఒక్కొక్క శ్రేణిగా ఏర్పడ్డారు.
- ప్రతి శ్రేణికి శ్రేష్ఠి అనే అధ్యక్షుడు ఉండేవాడు.
- శ్రేష్ఠి కార్యస్థానం నిగమసభ
- ప్రతి శ్రేణి తనకు తానే నిబంధనలను రూపొందించుకునేది. దీన్ని శ్రేణి ధర్మం అనే వారు.
- ఒక వృత్తి వారు మరో వృత్తిలో ప్రవేశించకుండా శ్రేష్ఠి విధించే నిబంధన– సమయ ధర్మం

### శ్రేణి నిర్వర్తించే ప్రధాన విధులు

- సభ్యుల శ్రేయస్సును సంరక్షించడం
- బ్యాంకులుగా వ్యవహరించడం
- సభ్యుల నుంచి డిపాజిట్లు స్వీకరించడం
- సభ్యుల డిపాజిట్లపై 12 శాతం వరకు వడ్డీ చెల్లించడం.
- రుణాలను మంజూరు చేయడం
- సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం
- శాతవాహనుల కాలంలో కర్షక ప్రతినిధి గహపతి
- శాతవాహనుల కాలం నాటి శాసనాల ప్రకారం –18 శ్రేణులు ఉన్నట్లు తెలుస్తుంది. అవి

| | |
|---|---|
| హాలికులు – | వ్యవసాయదారులు |
| కోలికులు– | నేతపనివారు |
| గధికులు – | సుగంధ ద్రవ్యాల తయారీ |
| వధకులు – | వడ్రంగులు |
| పసకరులు – | మేదరవారు |
| తిలపిసకులు – | నూనెతీసేవారు |
| కులరికులు – | కుమ్మరులు |
| కాసాకారులు– | ఇత్తడి పనివారు |
| కుమారులు– | కమ్మరులు |
| మాలాకారులు– | పూలవర్తకులు |
| లోహవాణియులు – | ఇనుప వర్తకులు |
| సువణకారులు – | బంగారం పనివారు |
| సేలవధకులు – | రాతి పనివారు |
| అవేసినులు – | చేతి వృత్తులవారు |
| గోపాలక – | గోవులను కాచేవారు |
| తెసకారులు – | మెరుగుపెట్టేవారు. |
| లేఖకులు – | రాయసగాళ్లు, రాతలు రాసేవారు |
| చమ్మకారులు– | చర్మకారులు |
| వెజ – | వైద్యం చేసేవారు |
| సేది – | వ్యాపారులు |
| మీఠికులు– | రాయి మెరుగుపెట్టేవారు |
| మణికారులు – | రత్నం పనివారు |
| ధన్నిక – | ధాన్య వర్తకులు |
| ఉదయంత్రిక – | నీటి పారుదల నిపుణులు |

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

### బీహెచ్ఈఎల్‌లో...

భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 33
- పోస్టులు: సీనియర్ ఇంజినీర్, డిప్యూటీ మేనేజర్, సీనియర్ మేనేజర్
- విభాగాలు: పవర్ ఎలక్ట్రానిక్స్, మెకానికల్, సిస్టమ్, పవర్ మాడ్యూల్, నేవల్ బ్యాటరీ ప్యాకింగ్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 31
- వెబ్‌సైట్: https://edn.bhel.com

### ఈసీఐఎల్‌లో..

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 30
- పోస్టులు: గ్రేడ్–2 టెక్నీషియన్
- విభాగాలు: ఫిట్టర్, మెషినిస్ట్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 13
- వెబ్‌సైట్: https://www.ecil.co.in

### సైంటిఫిక్ టెక్నికల్ పోస్టులు

కేంద్ర హోం శాఖ పరిధిలోని ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 25
- పోస్టులు: డిప్యూటీ డైరెక్టర్, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్, సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 14
- వెబ్‌సైట్: https://www.nfsu.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్


పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. సోషియాలజీ, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# NEP–2020ని అనుసరించి విద్యానిర్మితిలో ‘5’ను ఏ దశగా పేర్కొంటారు?

డీఎస్సీ ప్రత్యేకం
పీఐఈ

1. NEP–2020కి చైర్మన్‌గా ఎవరు వ్యవహరించారు?
   1) స్మృతి ఇరాని
   2) టి.ఎస్.ఆర్ సుబ్రమణ్యం
   3) కె.కస్తూరి రంగన్
   4) రమేశ్ నిశాంత్ పోఖ్రియాల్
2. భారతదేశాన్ని నిలకడగా ఒక సమాన శక్తిమంత జ్ఞాన వ్యవస్థగా మార్చేందుకు దోహదపడే భారతీయ మానవీయ విలువలపై ఆధారపడి విద్యా వ్యవస్థ అనేది దేని దృక్పథం?
   1) NEP 1968 2) NPE 1986
   3) POA 1992 4) NPE 2020
3. ‘విద్యారంగ సవాళ్లు–భవిష్యత్ దృక్పథం’ అనేది ఏ విధాన నినాదం?
   1) NPE 1986 2) NPE 1968
   3) NPE 2020 4) NCE 2005
4. NPC–2020 మౌలిక మార్గదర్శక సూత్రాల్లో కానిది?
   1) సహకారం, సామూహిక పని వంటి జీవన నైపుణ్యాలు
   2) బోధనలో, బోధనా శాస్త్రంతో యాంత్రికత
   3) నేర్చుకునే స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయడం
   4) బట్టీకి నిరుత్సాహం
5. మొదలియార్ కమిషన్ ప్రతిపాదించిన విద్యా నిర్మితి?
   1) 5+3+3+4 2) 5+4+3+3
   3) 5+3+4+3 4) 12+4
6. NEP–2020 ద్వారా మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖను ఏ శాఖగా పేర్కొంటున్నారు?
   1) విద్యా మంత్రిత్వ శాఖ
   2) సామాజిక న్యాయం సాధికార మంత్రిత్వ శాఖ
   3) అభివృద్ధి మంత్రిత్వ శాఖ
   4) మానవ వనరుల మంత్రిత్వ శాఖ
7. NEP–2020 విద్యా నిర్మితిని గుర్తించండి.
   1) 5+3+4+3 2) 5+3+3+4
   3) 4+3+5+3 4) 3+5+4+3
8. NEP–2020 ద్వారా ఏ తరగతిలో కంప్యూటర్ కోడింగ్‌ను అమలు పరచాలని సూచించారు?
   1) 7వ తరగతి 2) 9వ తరగతి
   3) 6వ తరగతి 4) 5వ తరగతి
9. NEPని విస్తరించండి?
   1) National Exam Policy
   2) National Education Policy
   3) National Exchange Policy
   4) New Education Policy
10. NEP–2020ని అనుసరించి విద్యానిర్మితిలో ‘5’ను ఏ దశగా పేర్కొంటారు?
    1) సిద్ధపాటు 2) మధ్య
    3) మాధ్యమిక 4) పునాది పూర్వక
11. NEP–2020 ద్వారా ఏ కోర్సు రద్దు చేశారు?
    1) M.Phil 2) Phd
    3) M.Tech 4) M.Pharm
12. CCCE ప్రణాళికను అభివృద్ధి పరిచి MHRDతో పాటు ఎవరి సమన్వయంతో కలిపి అందిస్తారు?
    1) అభివృద్ధి శాఖ స్త్రీ, శిశు
    2) ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ
    3) ఆదివాసి వ్యవహారాల శాఖ
    4) పైవన్నీ
13. త్వరలో అమలు కానున్న ప్రధానమంత్రి పోషక్ ఏ తరగతి పిల్లల నుంచి వర్తింపజేయాలనే ప్రతిపాదన ఉంది?
    1) మధ్య దశ 2) మాధ్యమిక
    3) పునాదిపూర్వక 4) సిద్ధపాటు
14. ఉపాధ్యాయులు స్వీయ వృత్తి పర ప్రగతి కోసం ఒక సంవత్సరం కాలానికి కృషి చేయాల్సిన గంటలు?
    1) 40 2) 50 3) 60 4) 45
15. 2050 నాటికి అందించే B.Ed కోర్సు ఏ విధంగా పొందవచ్చు?
    1) నాలుగు సం. సమీకృత B.Ed
    2) డిగ్రీ పూర్తి చేసినవారికి రెండు సం. B.Ed
    3) మాస్టర్ డిగ్రీ పూర్తి చేసినవారికి సం.B.Ed
    4) పైవన్నీ
16. NPE–2005 ప్రకారం ప్రత్యేక ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించి NCTE ఏ సంస్థతో సమన్వయంతో కొనసాగించాలి?
    1) REC 2) IRC
    3) RCI 4) IRCTC
17. ఉపాధ్యాయుడు రసాయన శాస్త్ర ప్రశ్న పత్ర రూప కల్పనలో రసాయన సమీకరణాన్ని రూపొందించవలెనన్న MS Word లో Menuలోని అంశం?
    1) Mailings
    2) Refrescences
    3) Page Layout
    4) Insert
18. NEP–2020కి సంబంధించి నాణ్యమైన విద్యను సాధించటానికి అనుసరిస్తున్న విధానాల్లో సరైనది?
    1) కళ, వృత్తి నైపుణ్యాల సాధన స్థానిక అనుభవజ్ఞులను మాస్టర్ ఇన్‌స్ట్రక్టర్‌లుగా నియమించుకోవడం
    2) ECCC విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలను విహారయాత్రగా సందర్శించటం ద్వారా వారిని సంసిద్ధులను చేయవచ్చు
    3) ఉపాధ్యాయులు పదోన్నతిని పొందటంలో కేవలం సీనియారిటీకి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం సరికాదు
    4) పైవన్నీ సరైనవే
19. ఉపాధ్యాయుల నియామక ప్రక్రియలో అనుసరించే విధానంలో సరైన అంశాన్ని గుర్తించండి?
    1) సంబంధిత రంగంలో తగిన అర్హతలు అవసరం లేదు
    2) PETలో అర్హత అవసరం లేదు
    3) స్థానిక భాషలో బోధించగలిగే వారికి ప్రాధాన్యం లేదు
    4) నియామక సందర్భంలో డెమో కూడా పరిగణిస్తారు
20. ECCE లేదా అంగన్‌వాడీల్లో బోధించే వారిలో 10+2 అర్హత గలవారికి ఎన్ని నెలల సర్టిఫికెట్ కోర్సును అందించాలని పేర్కొన్నారు?
    1) 9 2) 6 3) 12 4) 3
21. మొదటి జాతీయ విద్యా విధానం (NPC) ఏ నివేదిక, సిఫారసుల ఆధారంగా తీసుకొచ్చారు?
    1) TSR సుబ్రమణ్యం
    2) DS కొఠారి 3) మొదలియార్
    4) సర్వేపల్లి రాధాకృష్ణన్
22. ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తిని ఏ సంవత్సరానికి 50శాతానికి పెంచాలని NEP2020 లక్ష్యంగా పెట్టుకుంది?
    1) 2030 2) 2035
    3) 2022 4) 2025
23. NEP–2020 ప్రకారం కనీసం ఏ గ్రేడ్ వరకు మాతృభాష లేదా ప్రాంతీయ భాషలో విద్యా బోధన జరగాలి?
    1) 10వ 2) 6వ
    3) 5వ 4) 8వ
24. NEP–2020 ని అనుసరించి ECCE లు అన్ని ప్రాంతాల్లో అందుబాటులో లేకపోవడం వల్ల 1వ తరగతి పిల్లలకు ఎన్ని నెలలు తాత్కాలిక School Preparatory Module ను రూపొందిస్తారు?
    1) 3 నెలలు 2) 6 నెలలు
    3) 12 నెలలు 4) 5 నెలలు
25. NEP–2020ని అనుసరించి సరైన ప్రవచనం?
    1) విద్య అందుబాటు
    2) నాణ్యతతో కూడిన విద్య
    3) జవాబుదారీతనం
    4) పైవన్నీ
26. విద్యార్థి సామర్థ్యానికి ప్రతీకగా నిలిచే ప్రతి అంశాన్ని ఫోల్డర్‌లో నమోదు చేసి నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని కంప్యూటర్ సాయంతో వినియోగించటాన్ని ఏమంటారు?
    1) రూబ్రిక్
    2) టెలి కొలాబరేషన్
    3) పోర్టు ఫోలియో
    4) టెలీ కాన్ఫరెన్స్
27. NPICTSE–2012 కి సంబంధించి సరికాని అంశం?
    1) ICT సమాజానికి తగిన వాతావరణం కల్పించటం
    2) జాతి నిర్మాణానికి తోడ్పడే విధంగా ICT సమాజం
    3) ICT ని విద్య కోసం సమర్థంగా వినియోగించడం
    4) ICT సాధనాలు ఉచితంగా అందుబాటులోకి తేకపోవడం
28. అమ్మ ఒడి ద్వారా ప్రధానోపాధ్యాయుని ఖాతాలోకి వచ్చి చేరిన నిధులను వేరొకరు ICT సాయంతో దొంగిలించడం అనేది ఏ రకమైన సైబర్ నేరం?
    1) వైరస్ 2) హ్యాకింగ్
    3) పైరసీ 4) గ్రంథ చౌర్యం
29. రెబెక్కా ఆల్బర్ సూచించిన స్కఫోల్డింగ్ వ్యూహాల్లో మొదటి అంశం?
    1) ప్రశ్నలను అడగడం
    2) ICT సాధనాలను వినియోగించడం
    3) విరామం 4) చూపిస్తూ చెప్పడం
30. 9 అనే సంఖ్యను ద్విసంఖ్యామానంలోకి మార్చితే?
    1) 1001 2) 0010
    3) 0100 4) 1111
31. MS Office 2007ను ఎంపిక చేసిన ప్రదర్శించబడే ప్యాకేజీల సంఖ్య?
    1) 7 2) 5
    3) 9 4) 6



**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 4 | 3. 1 | 4.2 |
| 5. 3 | 6. 1 | 7. 2 | 8.3 |
| 9. 2 | 10.4 | 11.1 | 12. 4 |
| 13.3 | 14.2 | 15.4 | 16. 3 |
| 17.4 | 18.4 | 19.4 | 20. 2 |
| 21.2 | 22.2 | 23.3 | 24. 1 |
| 25.4 | 26.3 | 27.4 | 28. 2 |
| 29.4 | 30.1 | 31.4 | |

దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్



### టైమ్ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ మౌసమీ భట్టాచార్య నియమితులయ్యారు. అయితే రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ కింద ఉన్న అధికారాలను అనుసరించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ న్యాయమూర్తులను బదిలీ చేసింది?
   1) ఆర్టికల్ 221 (1) 2) ఆర్టికల్ 222 (1)
   3) ఆర్టికల్ 342 (1) 4) ఆర్టికల్ 322 (1)
   జవాబు: 2
2. సరస్వతి సమ్మాన్–2023 పురస్కారానికి ఎవరిని ఎంపిక చేశారు?
   1) నారాయణ దాసు 2) గుల్జార్
   3) ప్రభా వర్మ 4) పై అందరికీ
   జవాబు: 3
3. ఇటీవల కేంద్ర ఎన్నికల కమిషనర్ వెల్లడించిన వివరాల ప్రకారం దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య?
   1) 97.28 కోట్లు 2) 99.28 కోట్లు
   3) 87.98 కోట్లు 4) 97. 88 కోట్లు
   జవాబు: 1
4. దేశంలోని మొత్తం ఓటర్లలో ఉన్న పురుష, మహిళా ఓటర్ల సంఖ్య వరుసగా ఎంత? (కోట్లలో)
   1) 47.1, 49.7 2) 47.9, 49.8
   3) 49.7, 47.1 4) 48.7. 47.1
   జవాబు: 3
5. పీచు మిఠాయిల్లో ప్రమాదకరమైన రంగులు గుర్తించడంతో ఇటీవల ఏ రాష్ట్రంలో వీటి విక్రయాన్ని నిషేధించారు. ఆ రాష్ట్రం ఏది?
   1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్
   3) హర్యానా 4) హిమాచల్‌ప్రదేశ్
   జవాబు: 4
6. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లోకి మరో మూడు లక్షల మందిని తీసుకునే విస్తరణ ప్రతిపాదనను కేంద్ర రక్షణ శాఖ మంత్రి ఆమోదం తెలిపారు. ప్రస్తుతం దేశంలో 20 లక్షల మంది క్యాడెట్లు ఉన్నారు. ఎన్‌సీసీ ఎప్పుడు ప్రారంభమైంది?
   1) 1956 2) 1948
   3) 1947 4) 1950 జవాబు: 2
7. లోక్‌పాల్ చైర్‌పర్సన్‌గా నియమితులైన విశ్రాంత న్యాయమూర్తి ఎవరు?
   1) జస్టిస్ అజయ్ మాణిక్‌రావ్ ఖాన్విల్కర్
   2) జస్టిస్ ఎన్‌వీ రమణ
   3) జస్టిస్ రంజన్ గొగోయ్
   4) పై ఎవరూ కాదు జవాబు: 1
8. హైదరాబాద్ లాడ్‌బజార్‌లో ప్రసిద్ధి చెందిన లక్క గాజులకు జీఐ గుర్తింపు లభించింది. ఇప్పటికే హైదరాబాద్ హలీమ్‌కు జీఐ ట్యాగ్ దక్కింది. లక్క గాజులతో కలిపి తెలంగాణలో ఎన్ని ఉత్పత్తులకు జీఐ గుర్తింపు లభించింది?
   1) 20 2) 17 3) 12 4) 16
   జవాబు: 2

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్ సౌజన్యంతో...